ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

సంపుటి 14
సంచిక 352

విజయవాడ, జూన్ 27, 1974 గురువారం

4 పేజీలు
18 పైసలు

123120

రెండు వేల ఏళ్ళనాడు చీరలు ధరించే పద్ధతి

హూస్టన్, జూన్ 26 — వళిత్రయాన్ని ప్రదర్శిస్తూ ఇప్పుడు స్త్రీలు చీరలు ధరించే పద్ధతి ఇండియాలో కనీసం రెండు వేల సంవత్సరాల నాటిదని ఒక పురాతత్వ శాస్త్రవేత్త అభిప్రాయం వెల్లడించారు.

అయితే, ఈ పద్ధతి 1850—1950 మధ్య అదృశ్యమయిందని డాక్టర్ హెచ్. డి. శంకాలియా అన్నారు.

పెద్దాపురంలో బోదకాలుకు

అద్భుత చికిత్స

ఇంజక్షన్లు, ఆపరేషనేం అవసరం లేకుండానే బోదకాలుకు అద్భుత చికిత్స చేయబడుతున్నది. చికిత్సపొందిన రెండవవారికే పరిణామం గ్యారంటీగా చూపబడును.

పరీక్షించుకోవలెను: ఉదయం 8 గంటల నుండి 12 గంటలవరకు సాయంత్రం 3 గంటలనుండి 6 గంటల వరకు.

డాక్టరు గరికపాటి విశ్వపతి
సీనియర్ సెంటర్ : పిఠాపురం.
తూర్పు గోదావరి జిల్లా.

"అరాచకాన్ని సృష్టించే పార్టీలను లోకం తరుమ సహించబోము" — అసెంబ్లీలో ముఖ్యమంత్రి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 26 — రాష్ట్రంలో ఏ రాజకీయపార్టీ అయినా దౌర్జన్య తర్యలకు ఒడిగట్టి అరాజకాన్ని సృష్టించడానికి ప్రయత్నించిన పక్షంలో ప్రభుత్వం అట్టి తర్యలను సహించబోదని, వారిని అణచివేయగలమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీలో హెచ్చరించారు.

కృష్ణాజిల్లా గన్నవరం ప్రాంతంలో పోలీసులు మితిమీరి వ్యవహరిస్తున్నారని, ప్రజలను బానిసలు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ మార్క్సిస్టు పక్షనేత శ్రీ ఎం. ఓంకార్, వారికొంతమంది సభ్యులు ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి సమాధానమిస్తూ అయన చెప్పారు.

ఆ సందర్భంలో మార్క్సిస్టు లెజిస్లేచర్ శ్రీ గుంటూరు బసవయ్య తమను కలవనుకొని తమ పార్టీ వారి పరిస్థితి పట్ల శ్రీ వెంగళరావు అన్నారు. అంతేగాకుండా అఖిలభారత మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఏ. మందయ్య కూడా తన్ని తమను కలుసుకొని తమ పార్టీ వారు చేసినది తప్పని అంగీకరించారని అయన అన్నారు. అయినప్పటికీ గన్నవరం చుట్టు ప్రక్కల గ్రామాలలో వున్న పరిస్థితి గురించి దర్యాప్తుకు లెజిస్లేటర్లతో ఒక కమిటీని నియమించడానికి తాను సిద్ధమేనని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు సావధాన తీర్మానం పై శ్రీ ఓంకార్ ప్రసంగిస్తూ ఏప్రిల్ 29వ తేదీన గన్నవరంలో పోలీసులు మితిమీరి వ్యవహరించారని, 300 మంది కి లాఠీ దెబ్బలు తగిలాయని అన్నారు. పోలీసులు 60 మందిని మాత్రమే అరెస్టు చేసినట్టు చెబుతున్నప్పటికీ, వాస్తవంగా ఎంత మంది అరెస్టు అయినదీ ఎవరికీ తెలియదని అయన అన్నారు.

పెక్కు గ్రామాలలో వ్యవసాయ కార్మికులను పోలీసులు హింసిస్తున్నారని కూడా శ్రీ ఓంకార్ ఫిర్యాదు చేశారు.

ఈ సంఘటనలపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని డాక్టర్ కె. రంగారావు, శ్రీ సి. వి. రావు, శ్రీమతి ఈశ్వరీబాయిలు కోరారు.

జూన్ ఒకటవ తేదీకి ముందు వున్న నిర్బంధం పాతరెట్టలే విధ్రంసించవలసిందిగా కలెక్టర్లకు ఆదేశాలు పంపినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

కాలేజి విద్యార్థుల సంఖ్య తగ్గుదల

న్యూఢిల్లీ, జూన్ 26— బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో పోయిన కొలది సంవత్సరాలుగా కాలేజి విద్య నభ్యసించే యువతి, యువకుల సంఖ్యలో పెద్ద తగ్గుదల కనిపిస్తున్నది. తమిళనాడు, కర్ణాటక కేరళ రాష్ట్రాలలో మాత్రమే కొద్దిపాటి పెరుగుదల వుంది.

మహారాష్ట్రలో, ఢిల్లీలో కాలేజ్ కోర్సులకు రద్దీ పెరుగడం మరొక ముఖ్య విశేషం. విద్యార్థుల సంఖ్యలో తగ్గుదలవల్ల పశ్చిమ బెంగాల్, బీహార్లలో తీవ్ర పరిణామాలు ఉత్పన్నమైనవి. ఆ రెండు రాష్ట్రాలలో పెక్కు ప్రయివేట్ కాలేజీలు మూసివేత సమాధానాన్ని ఎదుర్కొంటున్నాయి.

కలకత్తా విశ్వవిద్యాలయం, పశ్చిమ బంగాల్ సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు పరీక్షలలో అక్రమాలను నివారించడానికి తగిన చర్యలను తీసుకొన్న తర్వాత కాలేజి విద్యార్థుల సంఖ్యలో తగ్గుదల ప్రారంభమైంది.

"మారే ఆలోచించండి"

"రోజూ ఇలా కూర్చుంటున్నా రేమిటి ?"

"కొంతమంది స్వాముల వార్లు ఆహారం లేకుండా. గాలితో బ్రతుకుతారట, ఈ కరువు రోజుల్లో నేర్చుకుంటే మంచిదని !"

రాష్ట్రపతి పదవికి ఎన్నికలో పోటీపై శ్రీ గిరి వ్యాఖ్య

బండీపూర్, జూన్ 26— రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలలో తిరిగి పోటీపడతారా? అని పత్రికలవారు రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిని ప్రశ్నించగా "దానిని గురించి మీరే ఆలోచించండి" అని అన్నారు.

రాష్ట్రపతి శ్రీ గిరి నే డిక్కడకు విమానంలో వచ్చినప్పుడు ఆయన పత్రికలవారితో కరదాలనం చేస్తున్న సమయంలో ఈ ప్రశ్న వేశారు.

తిరిగి ఎన్నికలలో పోటీపడే విషయం ఆలోచిస్తున్నానని రాష్ట్రపతి అన్నారని ఒక విలేకరి మరొకరికి వివరిస్తున్నప్పుడు రాష్ట్రపతి ఆ వివరణ విని, "నన్నది మీరు ఆలోచించండి" అని స్పష్టపరచారు.

పారిశ్రామిక సంస్థలచే ముడిసరకు దుర్వినియోగం

దర్యాప్తుకు సి. బి. ఐ. ని కోరాలని నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 26— రాష్ట్రంలో కొన్ని పారిశ్రామిక సంస్థలు ముడిసరకును దుర్వినియోగం చేస్తున్నట్టు వస్తున్న ఆరోపణలపై దర్యాప్తు జరపవలసిందిగా సి.బి.ఐ.ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ సి.హెచ్. వెంకట్రావు నేడు శాసనసభ్యులకు చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ "అసలు సంస్థలకన్నా 33 సెంట్రల్ సెక్టర్ యూనిట్స్ పైచిలుకు రద్దుచేసినట్టు మంత్రి తెలియజేశారు.

మైనర్లను పొందుతున్న 288 బూడిద కవు పారిశ్రామిక సంస్థల రిజిస్ట్రేషన్లను కూడా ప్రభుత్వం రద్దుచేసినట్లు అయన వివరించారు.

అట్టి సాంప్రదాయాలకు స్వస్తి చెప్పించాలని ప్రభుత్వం "బాగా పట్టుదలగా" వున్నట్టు మంత్రి చెప్పారు.

1972-73 లో జరిపిన దర్యాప్తులో ముడి సరకును దుర్వినియోగం చేస్తున్నట్టు కనుగొనబడిన సంస్థలకు ప్రభుత్వం ముడి సరకు కోటాను తగ్గించివేసింది. రిజిస్ట్రేషన్లను రద్దుచేసేందని మంత్రి చెప్పారు. అయితే ముడిసరకు దుర్వినియోగం కొనసాగుతూనే వున్నదని మంత్రి అంగీకరించారు.

అలహాబాద్‌లో బ్యాంకి క్యాషియర్ అరెస్టు

దొంగనోట్ల చెలామణి

అలహాబాద్, జూన్ 26— దొంగ నకిలీ రూపాయల నోటును కొనాదారులకు ఇస్తున్నారనే ఆరోపణపై పాక్ బ్యాంకి చీఫ్ కాషియరీను పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

దొంగనోట్లుగా భావించే అయిదువేల నకిలీ రూపాయలు పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

దొంగనోట్ల చెలామణి అయిదువేల నకిలీ రూపాయలు పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

మంత్రులకు ముందుగా వైద్యపరీక్ష

అసెంబ్లీలో సభ్యుని సూచన

హైదరాబాదు, జూన్ 26— మంత్రివర్గంలోకి ఎవరినైనా తీసుకొనబడేముందు వారికి వైద్య పరీక్ష జరపడం అవసరమవుతుందని నిన్న రాష్ట్ర అసెంబ్లీలో సి.పి.ఇ. హోదాలో మజ్లిస్ సభ్యుడు శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ సూచించారు.

రాష్ట్రంలో పలువురు మంత్రులు గుండె జబ్బులతో బాధపడుతున్నారని, వారిలో కొందరికి ఒకటి కంటే ఎక్కువసార్లు గుండెపోటు వచ్చిందని అయన అన్నారు.

1974-75 రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంలో అయన ప్రసంగిస్తూ కీలక పదవులలో వున్నవారికి వైద్య పరీక్ష అవసరం కాగా, మంత్రివర్గంలో చేరదలచుకొనేవారికి తప్పనిసరి పరీక్షలు అవసరమని, లేదంటే కనీసం ఆరోగ్యపరిస్థితి కాని అనువరంగా కేర్కొన్న పోవడం ఆశ్చర్య కరమని శ్రీ ఒవైసీ చెప్పారు.

పౌరసరఫరాల సంస్థ ఏర్పాటు : అసెంబ్లీలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 26— ధాన్యం, బియ్యం సేకరణ, వాటి రవాణా, నందేకి వ్యవహారాలు నిర్వహించడానికి పౌరసరఫరాల కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి శ్రీ పుల్లా సుబ్బారాయుడు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఆహార వాణిజ్య సంస్థ నిర్వహణ వ్యయం చాలా ఎక్కువగా వున్నదని, క్రమశిక్షణా రాహిత్యం పెరిగిందని, నష్టం జరుగుతున్నదని ఆరోపణలు కలవని మంత్రి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం భారత్ ఆహార ధాన్యాల నిల్వలకు సంబంధించి సంస్థకు వాణిజ్య సంస్థ కార్యకలాపాలను పరిమితం చేయాలనికూడా సంకల్పించినట్టు అయన వెల్లడించారు.

రాష్ట్రంలో పౌర సరఫరాల పౌర సప్లయిస్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి శ్రీ పుల్లా సుబ్బారాయుడు నేడు అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ సి. వి. కె. రావు వ్యాఖ్యపై ముఖ్యమంత్రి నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26— ఇండిపెండెంట్ పక్షనేత శ్రీ సి. వి. కె. రావును "కంట్రోల్" చేయలేనందుకా ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఏ. రంగారెడ్డికి విరసనవ్యాఖ్యగా తెలిపారు. శ్రీ సి. వి. కె రావు "కంట్రోల్ లేకుండా వ్యవహరిస్తున్నా"రని అన్నారు.

ఎరువుల ధరలకు సంబంధించిన కాల్ అటెన్షన్ నోటీసుపై ప్రసంగిస్తూ శ్రీ సి. వి. కె. రావు తూర్పు గోదావరి జిల్లాలో "శ్రీ వెంగళరావును ముఖ్యమంత్రి చేసిన" పెద్ద భూస్వాములు ఎరువులను కల్పచేసినట్లు ఆరోపించినప్పుడు ముఖ్యమంత్రి ఈ సూచన చేశారు.

ఈ వ్యాఖ్యపట్ల ముఖ్యమంత్రి విరసన తెలిపారు.

అవసరంఅయితే విషయాన్ని అయన స్పష్టపరిస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ సి.వి.కె. రావు వ్యాఖ్యపై తూర్పు గోదావరికి చెందిన మరొక పక్షనేత శ్రీ కుడుపూడి ప్రభాకరరావు కూడా విరసన తెలుపుతూ, ఎరువుల కమిటీలో తాను పక్షనేతనని, పెద్ద భూస్వాములకు ప్రత్యేకంగా ఎరువులను కేటాయించలేదని అన్నారు. పక్షనేతగావున్న వ్యక్తిపట్ల శ్రీ సి. వి. కె. రావు దుర్వినియోగపరుస్తున్నారని అన్నారు.

మరొక కాంగ్రెసు పక్షనేత శ్రీ సి. గోపారెడ్డి కూడ విరసన తెలిపారు.

అయితే శ్రీ సి. వి. కె రావు తిరిగి తన ఆరోపణలను పునరుద్ఘాటించారు.

ఈ దశలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. శ్రీనివాస్ మోక్షం కలుగజేసుకొని మాట్లాడుతూ ఒక పక్షనేత ప్రవంగిస్తున్నప్పుడు ఇతర పక్షనేతలు అయనపై దాడిచేయడం సముచితం కాదని అన్నారు. స్పీకర్ తరచు అదుపులో వుండాలని, ఇతర పక్షనేతలు కాదని అన్నారు.

ఖాయమ్‌లో గెరిల్లాలకు శిక్షలు

బీరూట్, జూన్ 26— కడపటి మార్చిలో ఖార్తూమ్‌లోని సౌదీ అరేబియా కార్యాలయంపై దాడిచేసి ముగ్గురు వ్యక్తుల దేహాలను తూట్లుపొడిచిన ఎనిమిది మంది పాలస్తీనా గెరిల్లాలకు సూడాన్ కోర్టు జీవిత శిక్షలు విధించినట్టు ఖార్తూమ్ వార్తా సంస్థ తెలియజేసింది.

కోస్తాజిల్లాలపట్ల ప్రభుత్వం చిన్నచూపు

బడ్జెట్‌పై శాసనమండలి మూడవరోజు చర్చలో ఇద్దరు కాంగ్రెసు సభ్యుల ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26 — ఆంధ్ర రాష్ట్రం పరకంగ్రిందట రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం మంజూరుచేసిన 90 కోట్ల రూపాయలను మూడు ప్రాంతాలకు సంబంధించి కోస్తా జిల్లాలకు అన్యాయం జరిగిందని నేడు శాసనమండలిలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు వాదించారు.

కనీసం మూడు వందలకోట్ల రూపాయల సహాయం కావాలని కేంద్రంపై పత్రిక తేవాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ పాలడుగు వెంకటరావు, శ్రీమతి పాపిశెట్టి దేవి, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. వి. కృష్ణారావు వాదించారు.

బడ్జెట్ పై నేడు జరిగిన మూడవరోజు చర్చలో పాలొన్న నలుగురు సభ్యులు తమ ప్రసంగంలో ధరల పెరుగుదలపై ప్రస్తావించారు.

పెట్టి తర్వాత శ్రీ వి. పి. రామకృష్ణారావు ప్రారంభిస్తూ బడ్జెట్‌లో ఒకటి రెండు మినహాయింపులు వున్నా మిగతా 98 అవగుణాలే వున్నాయని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ ధరల పెరుగుదల తగ్గించలేనంత వేగంగా వున్నదని, అరికట్టడానికి కేంద్రం వ్యవస్థ తర్యలు గైకొనడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయం అసలు పట్టించుకొనడం లేదని విమర్శించారు.

స్థానికుడు అన్న పదాన్ని వెంటనే నిర్వచించాలని, కేంద్ర విద్య విద్యాలయాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలని కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పాలడుగు వెంకటరావు ప్రసంగిస్తూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం ఇచ్చిన డబ్బును జనాభా ప్రాతిపదికపై పంపిణీ చేయాలని, కోస్తా జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలకు అదనపు నిధులు కేటాయించాలని చెప్పు మద్రాసు వార్త.

కౌన్సిల్ చైర్మన్‌చే వాయిదా తీర్మానం త్రోసివేత

హైదరాబాద్, జూన్ 26— ఇటీవల రిజర్వేషన్లమై సంబంధించిన ఉద్యోగులపై పోలీసులు జరిపిన అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రవేశపెట్టదలచిన వాయిదా తీర్మానాన్ని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ కొండా రామస్వామి త్రోసివేశారు.

సి.పి.ఐ. సభ్యుడు, కొండపల్లి ఇండిపెండెంట్ సభ్యుడు ప్రతిపాదించబడిన తీర్మానంపై అయన రూలింగ్ ఇస్తూ ఈ సమస్య అంత అత్యవసరమైనదిగా భావించడం లేదన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకోసం పోలీసులు లాఠీచార్జి జరిపినట్టు కన్పిస్తున్నదని, తక్షణప్రకారం అధికారులు తర్యలు తీసుకున్నారని అయన వ్యాఖ్యానించారు.

అయితే సమస్యను కాల్ అటెన్షన్ నోటీసు క్రింద అంగీకరించి, దన్ని విమర్శించేటికి గడువు నిర్ణయించారు.

రాష్ట్రపతి ఎన్నికలు

రిటర్నింగ్ ఆఫీసరు నియామకం

న్యూఢిల్లీ, జూన్ 26— రాజ్యసభ సెక్రటరీ జనరల్ శ్రీ వి. ఎస్. రమాదేవి రాష్ట్రపతి ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసరుగా నియమించారు.

కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించి, ఎన్నికల కమిషన్ ఈ నియామకంచేసింది.

రాజ్యసభ జాయింట్ సెక్రటరీ శ్రీ ఎస్. ఎస్. భలేరావును అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసరుగా నియమించారు.

జూన్ 27 వ తేదీన ప్రతిపక్షాల సమావేశానికి హాజరుకావలసిందిగా కోరుతూ అన్నా డి. ఎం. కె. కార్యదర్శి శ్రీ రామచంద్రన్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కళ్యాణ సుందరం పంపిన ఆహ్వానాన్ని తమిళనాడు జనసంఘం తిరస్కరించినట్టు మద్రాసు వార్త.

శ్రీ గోవిందరాజన్‌పై ప్రాసిక్యూషన్

కేంద్రం అనుమతించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26— పశ్చిమ గోదావరి జిల్లా మాజీ కలెక్టరు శ్రీ గోవిందరాజన్‌కు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రమంత్రి అనుమతి పొందింది తమిళనాడు నేడు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు శాసనసభలో శ్రీమతి జె. ఈశ్వరీబాయి ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

శ్రీ వెంగళరావు పెక్కు అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ గోవిందరాజన్ సస్పెన్షన్‌లో వుండలేదని, వెలుపలే తిరిగి చెప్పారు. అయితే అయన ఉద్యోగంకోసం వేచివున్నారని చెప్పారు.

ప్రభుత్వానికి అవినీతి పరిశోధకశాఖ నివేదిక అందినదని, సమస్యను పరిశీలిస్తున్నామని అయన తెలియచేశారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఆరోపణల వివరాలుగాని, కేసు ప్రస్తుతం ఏ పరిస్థితిలో వున్నదో తెలియజేయడంగాని అవిలవణీయం కాదని శ్రీ వెంగళరావు అన్నారు.

గోవిందరాజన్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదని, అయనపట్ల విచక్షణం ఎందుకు ప్రవర్తిస్తున్నారని శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి: ఏమి విషయాలు లేవు, దీనిపుడు ఎదురొచ్చినా ప్రభుత్వం పక్షపాతం కాదు.

కొందరు సీనియర్ అధికారులు శ్రీ గోవిందరాజన్‌ను రక్షించడానికి ప్రయత్నిస్తున్నట్టు శ్రీ వంకా సత్యనారాయణ చేసిన ఆరోపణను ముఖ్యమంత్రి తిరస్కరించారు.

డాక్టర్ రాధాకృష్ణన్

మద్రాసు, జూన్ 26— డాక్టర్ రాధాకృష్ణన్ క్రమంగా కోలుకొంటున్నట్టు నేటి మధ్యాహ్నం ఇక్కడి డాక్టర్లు తెలియజేశారు.

అయన ఆరోగ్యం మరింత సంతృప్తికరంగావున్నట్టు వారు ప్రకటించారు.

క్రిందటి శనివారం పక్షవాతంతో బాధపడగా మాజీ రాష్ట్రపతిని ఇక్కడ ఒక ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్చారు.

రిటైర్ అయినఅధికారులకు తిరిగి ఉద్యోగాలు

—అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, జూన్ 26— రాష్ట్ర మంత్రివర్గం కొద్దికాలం క్రింద కొన్ని నిబంధనలకు లోబడి రిటైరయిన అధికారులకు తిరిగి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయం ఎవరికి వర్తిస్తుందనే విషయం స్పష్టంగా తెలియలేదు. ఈ విషయాన్ని ఎవరికి వర్తిస్తుందో తెలియజేయవలసిందిగా ఎమ్మెల్యే శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రశ్నించారు.

ఒక కేసు విషయంలో మాదిరిగా ప్రతి కేసుకు సంబంధించి పేర్కొనడం జరుగుతుందని, మిగిలిన కేసులలో "అగిన అనుభవం కలిగిన వ్యక్తులు" అన్న కారణం పేర్కొన్నారు. "ఏదేని కాలాన్ని పొడిగించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు విడివిడిగా వున్నాయి. వ్యవస్థలో వున్న యువకులకు అవకాశాలు వ్యతిరేకంగాను వున్నాయి" అని శ్రీ శ్రీరాములు వివరించారు.

కొంతమంది అధికారుల సంతృప్తికరమైన పదవీకాలాన్ని పొడిగించడం జరిగిందని, తిరిగి ఉద్యోగాలలో నియమించడం జరిగిందని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వి. వి. కె రావు అభిప్రాయపడ్డారు.

(మిగతా 2 వ పేజీలో)

పొంతనలేని మంత్రుల ప్రకటనలు : అసెంబ్లీలో విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 26— కేంద్రంలోను, రాష్ట్రంలోను అధికారంలో వున్న రాజకీయ నాయకులను కార్యవర్గాలన్న సంతం పిరోహులు బ్లాక్‌మార్కెట్టు వారుగా అభివర్ణించవద్దు. పరిపాలనా యంత్రాంగంలో అధికారులు లంచగొండులు. అవినీతిలో కావలంవల్లనే దేశం ఈనాడు అనేక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని ప్రోగ్రెసివ్ డెమొక్రాట్స్ నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడు శాసనసభలో పేర్కొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ పై నేడు మూడవ రోజు చర్చలో పాల్గొంటూ ముఖ్యమంత్రి తమ పక్షానికి సమర్పించిన బడ్జెట్ "విలువలేని చెత్త" అని ఈ బడ్జెట్ అది ముద్రించబడిన కాగితం మాత్రం విలువ కూడా కలిగిలేదని శ్రీ శ్రీరాములు వర్ణించారు.

శ్రీ శ్రీరాములు 20 నిముషాలపాటు నిప్పులు కక్కుతున్నట్టు ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. ప్రవర్తనను ఒక మ్యూజిక్ పార్టీగా, ముఖ్యమంత్రిని ఆ మ్యూజిక్ పార్టీకి లీడర్‌గా శ్రీ శ్రీరాములు అభివర్ణించారు.

ముఖ్యమంత్రి అధికారమదాన్ని నాలుగు పార్శ్వాలుగా, శిఖరాగ్రంగా వున్నాయని విమర్శిస్తూ నాలుగు నెలల క్రితం తిరిగి అధికార మంత్రి టిటి అన్ అలౌంట్" ప్రవేశపెడుతూనారికి అదనంగా పదికోట్ల రూపాయలు ఇచ్చేందుకు ప్రణాళికా సంఘం నిరంగా వున్నదని ప్రకటించింది. ప్రణాళికా సంఘానికి నచ్చజెప్పే ప్రయత్నంలోనే వున్నామని, ఇప్పుడు ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో పేర్కొనడంలో కొత్తదం ఏమైనా కలదా? అని అయన ప్రశ్నించారు.

దినంతంటికి కారణం నిర్వహణం, అవినీతి, అనవసరంగా అయినవారికి ఆయనవారికి పదవులు కట్టబెట్టడం అన్నారు.

కేంద్రంలో అధికారంలో వున్నవారు మాటలు ఎలా వున్నా ఆచరణలో తిరగవెనుకటంచి ప్రాంతీయవాదులైన కొన్ని మార్కెటీ. వంటి పిరోహులు ప్రాంతాలను యాపారాలు చేస్తున్నారని. ఎం. కోటి. దూరాలుల సహకారం కావాలంటే ముఖ్యమంత్రి రిక్షా దిగటం ప్రదక్షిణాలు చేయవలసిన దురతి ఎందుకు ఎదురుతుందని శ్రీ శ్రీరాములు ప్రశ్నించారు.

ప్రభుత్వం కొనాలని ప్రైవేటు వ్యాపారులు, పారిశ్రామికులు లాభం అధికంగా గడించేందుకు తొక్కిడుతున్నదంటూ, ఎవరి ఉత్పత్తులకు ధరలు ఎలా పెరిగాయి అయిన వివరించారు.

ఐదేళ్ల క్రితం ఇప్పుడు ఏమయినా ఒకే 11 పేజీ యూనిఫారంపట్ల అభ్యంతరం తెలుపుతూ, అంత ఉద్యోగం అవసరం వుందే గాగి మనకు సమర్థవంతగా ఎందుకు వుండాలని శ్రీ శ్రీరాములు ప్రశ్నించారు.

రాష్ట్రాంగం తమను ఉద్యోగ అసాధారణ అధికారాలను వినియోగించి శ్రీ వి. రామకృష్ణారావు, శ్రీ కె. ఆర్. అమోస్ వంటి

భుట్టోను ఢాకాలో స్వాగత సన్నాహాలు

ఢాకా, జూన్ 26— పాకిస్తాన్ ప్రధాని భుట్టో రేపు ఇక్కడకు వచ్చినపుడు ఆయనకు సముచిత స్వాగతం లభించగలదు.

ప్రధాని భుట్టో వెంట 93 మంది అధికారులు, అనధికారులు వస్తున్నారు.

పాకిస్తాన్ అంతర్గత కలహాలు పెరగడంవలన భుట్టో బంగ్లాదేశ్ ఎర్పాటును రద్దు కావచ్చునని కొన్ని పత్రికలు వేడికట్టి ప్రకటించాయి.

బంగ్లాదేశ్ రేడియో పత్రికలు పాకిస్తాన్ వ్యతిరేక ప్రచారం చేస్తున్నట్టు పాకిస్తాన్ రేడియో చేసిన ఆరోపణను బంగ్లాదేశ్ అధికారులు ఖండించారు.

భుట్టో నేడే పయనం

న్యూఢిల్లీ, జూన్ 26— బంగ్లాదేశ్ మూడు రోజుల పర్యటనకై ప్రధాని భుట్టో రేపు ఢాకా వెళుతున్నట్టు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

ఆస్లో, జూన్ 26— నోర్వేజియన్ యూనియన్ విద్యార్థులు అణుపరీక్షకు వ్యతిరేకంగా నార్వే ఎరోపేన్ కేంద్రం నేడు వెలడించింది.

గత సంవత్సరము 6/2 మందిలో 123 మందికి సీట్లు వచ్చాయి
B.Sc., లెక్చరర్ ట్రేనింగ్ కలిగినవారు 2 వెలలుకు... ఇస్తున్నాం.

మెడికల్ ఎంట్రెన్స్‌కు

శిక్షణ క్లాసులలో అడ్మిషన్లు 1-7-74 నుండి

సమ్మర్ కోర్సులు ఎం. టెక్‌లో స్పెషల్ సబ్జెక్టులు, ఇంటర్ సబ్జెక్టులు ఉచితంగా... బాలురకు. బాలికలకు ప్రత్యేక హాస్టల్స్ గలవు. (సీట్లు పరిమితము)
ఇంటర్ పరీక్షలు తెలిసినతర్వాత మరొక బ్యాచ్ వుండును. Bi. P లో 50% వారికి 6వ రాయి నుండి మెట్రిక్, 10వ క్లాసులలో అడ్మిషన్లు జరుగుతున్నవి.

శాంతా కాలేజి
ఫోన్ : 21533
బ్రాడీపేట, 4వ లైను, గుంటూరు-2.
పరీక్షలకు రిపోర్టు చేయాలి ★ శ్రీ సుబ్బారావు, ప్రిన్సిపాల్

ఈ ఎంట్రెన్సు ప్రత్యేకంగా ఎంట్రెన్సు క్లాసులు ఫీజు 2 డాలర్లు సీటు దొంతి.

శాంతా కాన్వెంటు
ఫోన్ : 543
చీరాల

ఎర్పరిచుకుంది 10వ తరగతి, మెట్రిక్‌వరకు ఇంగ్లీషు మీడియం ... అడ్మిషన్లు దొరుకుతున్నవి హాస్టల్ గలదు. వి. శాంతకుమారి, ప్రిన్సిపాల్.

1974 జూన్ 27 గురువారం	1974 జూన్ 28 శుక్రవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆషాఢము అష్టమి: రా॥4_51 హస్త: రాత్రి 2_40 వర్జ్యం: మ॥ 11_35 నుంచి 1_08 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆషాఢ శు॥ నవమి: బా॥ 3_26 దిన: రా॥ 2_08 వర్జ్యం: మ॥ 10_29 నుంచి 12_02 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

బంగ్లా-పాక్ సంబంధాలు

పాకిస్తాన్ ప్రధాని భుట్టో బంగ్లాదేశ్ పర్యటన నేటి నుంచి ప్రారంభం కావలసి వున్నది. కాని, ఇది జరగకపోవచ్చునని పాకిస్తాన్ వార్తలు సూచిస్తున్నాయి. పాకిస్తాన్ కు, ప్రధాని భుట్టోకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ రేడియోలో, పత్రికలలో జరుగుతున్న ప్రచారం ఇందుకు కారణమని ఆ వార్తలు పేర్కొంటున్నాయి.

అయితే, ఇదే సమయంలో తమ దేశానికి తీవ్ర వ్యతిరేక ప్రచారం పాకిస్తాన్‌లో జరుగుతున్నదని బంగ్లాదేశ్ రేడియో ఆరోపిస్తున్నది. ఈ పరస్పరారోపణలనుబట్టి ఉభయ దేశాల మధ్య సుహృద్భావపూరితమైన వాతావరణం ఏ మాత్రం లేదని స్పష్టపడుతున్నది. ఇట్టి వాతావరణం లేనిదే శిఖరాగ్ర సమావేశాలు ఎన్నడు జయప్రదం కాబోవు. అయినా, ఈ సమయంలోనే, ప్రధాని భుట్టో బంగ్లా యాత్రకు ఎందుకు సంకల్పించారో తెలియదు.

నిజానికి బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్తాన్ పాలనలో రెండు దశాబ్దాలకుపైగా పడిన బాధలను, ముఖ్యంగా యాహ్యాఖాన్ పాలన తుది రోజులలో జరిగిన సంఘటనలను ఎన్నటికి మరచిపోలేరు. పాకిస్తాన్ సైన్యం 1971 లో జరిపిన అత్యాచారాలు, అమానుష చర్యలు దారుణమైనవి. ఆ సంఘటనల ప్రారంభ దినాలలో ప్రధాని భుట్టోకు ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగానైనా వాటిలో కొంత ప్రమేయం వున్నది. అవి జరుగుతున్నంత కాలం ఆయన ఒక్కసారైనా వాటిని ఖండించిన పాపాన పోలేదు.

ఇంత జరిగినా, ఆనాటి అత్యాచారాలను మన్నించడానికి బంగ్లాదేశ్ అంగీకరించింది. యుద్ధనేరస్థులను విచారణ జరపకుండా వదలిపెట్టడానికి నిర్ణయించడం ఇందుకొక నిదర్శనం; ప్రధాని భుట్టో పర్యటనకు సమ్మతించడం మరొక నిదర్శనం. అయినా, ఆనాటి సంఘటనలను బంగ్లాదేశ్ పత్రికలు పునశ్చరణ చేస్తున్నవనే కారణాన భుట్టో తన పర్యటనను వాయిదా వేసుకొనడం జరిగితే, బహుశా ఆయన పర్యటనకు ఎన్నడు అవకాశం రాదు.

ఈ సందర్భంలో బంగ్లాదేశ్‌కు ఏదో విదేశం ప్రోద్బలం వున్నదని పాకిస్తాన్ ఆరోపించడం గమనించదగింది. ఇండియాను దృష్టిలో పెట్టుకునే పాకిస్తాన్ ఈ ఆరోపణ చేసివుంటే అది తీవ్రంగా ఖండించదగింది. నిజానికి, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లమధ్య సయోధ్య ఏర్పడాలనే ఇండియా కోరుతున్నది. ఆ రెండు దేశాలమధ్యనే కాదు, మొత్తం ఉపఖండంలోనే సుహృద్భావపూరిత వాతావరణాన్ని ఇండియా కోరుతున్నది.

కాని, పాకిస్తాన్ ప్రవర్తన ఇందుకు ఏ మాత్రం అనుగుణంగా లేదు. సాధారణ సంబంధాల పునరుద్ధరణకు మొదటి మెట్టుగా ఈ నెలలో జరగవలసిన చర్చలను అది ఇండియా అణుపరీక్ష జరిపినదన్న సాకుతో రద్దుచేసింది. పైగా ఇస్లామిక్ సమావేశంలో ఇండియాపట్ల ఎంతో దుష్ప్రచారం చేసింది. ఇండియా జరిపిన అణుపరీక్షలో ఇజ్రాయెల్ పాత్ర కలదని అభాండం వేయడంవరకు దాని ప్రచారం వెళ్ళింది. ఇండియాపట్ల ఇస్లామిక్ రాజ్యాలలో వైముఖ్యం కలిగించడం దాని ఆశయం.

అయినా, ఉపఖండంలో శాంతి వాతావరణాన్ని నెలకొల్పడానికిగాను పాకిస్తాన్‌తోసమాధానపడడానికే ఇండియా, బంగ్లాదేశ్‌లు ప్రయత్నిస్తున్నాయి. బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల మధ్య ఇంకా పరిష్కారం కావలసిన కొన్ని సమస్యలు— నాన్-బెంగాలీ ముస్లిముల తరలింపు, ఆస్తిపాస్తుల లావాదేవీలు మొదలైనవి—వున్నాయి. బంగ్లాదేశ్ పత్రికలలో ఏదో వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదనే కారణాన ప్రధాని భుట్టో తన పర్యటనను విరమించుకొంటే, అది ఉపఖండంలో ఉద్రిక్తతల సడలింపుకు జరగవలసిన ప్రయత్నాలకు మరొక విఘాతం కాగలదు.

చిత్తూరు జిల్లాలో చౌక దుకాణాల నుంచి సెస్సు

—నిలిపివేయాలని కలెక్టరుకు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 26— జిల్లాలో చౌక దుకాణాలనుంచి క్వింటాల్‌కు పది రూపాయలు చొప్పున జిల్లా నందేశపు సెస్సు వసూలును జిల్లా నుంచి నిలిపివేయవలసిందిగా చిత్తూరు జిల్లా కలెక్టరును ఆదేశించారు.

శాసనసభలో 341 వ నిబంధన క్రింద శ్రీ కె. అమర్‌నాథ్‌రెడ్డి ప్రతిపాదించిన తీర్మానానికి మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ తుల్లా సుబ్బారాయుడు సమాధానమిస్తూ పైవిధంగా తెలియజేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడిని, లెజిస్లేటర్లను సంప్రతించిన తర్వాతనే జిల్లా కలెక్టర్ జూన్ ఒకటవ తేదీ నుంచి ఈ సెస్సు వసూలు చేయాలని నిర్ణయించినట్టు మంత్రి చెప్పారు. కొంతమంది అనధికారులు ఇందుకు తమ వ్యతిరేకత తెలియచేసిన కారణంగా వచ్చే నెల నుంచి ఈ సెస్సు వసూలును నిలిపివేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇది సమాచితమైన తర్కానికాదని ఇందుకు సంతాయిషీ ఇవ్వవలసిందిగా ఆయనను కోరామని, ఈలోపుగా వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కూడా ఆదేశించామని మంత్రి అన్నారు.

ఈ తీర్మానంపై శ్రీ ఆనూనాథరెడ్డి ప్రసంగిస్తూ ఈ సెస్సు వసూలును వ్యతిరేకించారు. ధరలు విపరీతంగా పెరిగిన ఈ తరుణంలో ఈ సెస్సు వసూలుచేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

రంగరాయ, కాకతీయ వైద్య కళాశాలలు

ప్రతి ఏడాది చేర్చుకొనే విద్యార్థుల సంఖ్యను 150 నుంచి 125కు తగ్గించవలసిందిగా రంగరాయ, కాకతీయ వైద్య కళాశాలకు ప్రభుత్వం నియమించిన అధికార కమిటీ సిఫారసు చేసిందని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు 341 వ నిబంధన క్రింద శ్రీ ఎ. వి. కె. రావు, మరి కొంత మంది ప్రతిపాదించిన తీర్మానానికి సమాధానం చెప్పారు.

ఏడాది తర్వాత రెండు మెడికల్ కాలేజీల మేనేజిమెంట్లను స్వాధీనం చేసుకొనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కూడా ఆ కమిటీ సిఫారసు చేసినట్టు మంత్రి చెప్పారు.

ఆ రెండు కాలేజీల గురించిన రద్దు చేయాలనే మెడికల్ కౌన్సిల్‌కు నివేదించవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని కూడా మంత్రి తెలియజేశారు.

సిక్కింలో పెద్దఎత్తున ఆందోళన చెలరేగే అవకాశాలు?

న్యూఢిల్లీ, జూన్ 26— సిక్కిం చోగ్యాల్ తన రాజ్యంలోని కాలా పరిణామాలను గురించి ఢిల్లీలో చర్చలు జరుపుతున్నప్పటికీ, 1973 ఏప్రిల్ జరిగిన ఆందోళనకంటే పెద్ద రీతిలో ఆందోళన చెలరేగగలదని గ్యాంగ్‌టక్ నుంచి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

"అధికారంలో వుండడానికి చోగ్యాల్ తగిన వ్యక్తి కాదు" అని ప్రజలు ఏకకంఠంతో ఉద్ఘాటిస్తున్నట్టు ఆ వార్తలు పేర్కొంటున్నాయి.

చోగ్యాల్ కడచిన రాత్రి ఇక్కడికి అడుదెంపునట్టికి, ఆయన విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ వర్దన్‌సింగ్‌ను వేటి సాయంత్రమే కలుసుకొనగలిగారు. ఆయన ప్రధానిని ఎప్పుడు కలుసుకునేది తెలియకుండేలేదు.

గ్యాంగ్‌టక్ నుంచి కాలా గా అందిన సమాచారాన్నిబట్టి పది, పన్నెండు వేలమంది ప్రజలు గ్యాంగ్‌టక్‌లో గుమిగూడారని, ఇంకా కొన్ని వెలమంది రాజధానికి చేరుకుంటున్నారని తెలుస్తున్నది.

లెబనాన్ రక్షణకు ఈజిప్టు సంసిద్ధత

ప్రెసిడెంట్ సాదత్ వెల్లడి

దీరూ, జూన్ 26— ఇజ్రాయెల్ విమాన దాడులనుంచి లెబనాన్‌ను కాపాడడానికి అయిదవసారి వస్తామనీయా యుద్ధ ప్రమాదం వచ్చినాసరే ఈజిప్టు తన విమాన దళాన్ని పంపగలదని ప్రెసిడెంట్ సాదత్ నేడు ప్రకటించారు.

"లెబనాన్‌లోని పాలస్తీనా శరణార్థులపై ఇజ్రాయెల్ దాడులపట్ల మేము చర్చకాసటు వుండకూడదని ప్రెసిడెంట్ నిక్సన్‌కు మేము తెలియజేయదలచాము," అని బీరూట్ నుంచి వెలువడే "అస్ సఫాదీ" పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

కడచిన అక్టోబరులో యుద్ధం జరిగి నప్పటినుంచి సిరియా తమకు అయుధాలు సప్లయి చేయడం ఆపివేసిందని అన్నారు.

కలకత్తాలో అక్రమంగా యురేనియం విక్రయం

అయిదుగురు అరెస్టు

కలకత్తా, జూన్ 26 — యురేనియం అక్రమ రవాణాచేసి అమ్ముతున్నారన్న ఆరోపణపై విన్న సెంట్రల్ కలకత్తా అయిదుగురు అనుమానం పోలీసులు అరెస్టు చేశారు. వారిని జూలై తొమ్మిదివరకు రిమాండ్‌లో వుంచుతారు.

కొందరు వ్యక్తులకు యురేనియం అమ్ముతుంగా వారిని పట్టుకొన్నట్లు కలకత్తా పోలీసులు చెప్పారు. 400 గ్రాముల యురేనియం వున్న పొట్లాన్ని వారినుంచి స్వాధీనం చేసుకున్నారు.

చిటగాంగ్ వరదలలో 80 మంది మృతి

ఢాకా, జూన్ 26— చిటగాంగ్ జిల్లాలో వరదలవల్ల 80 మంది మరణించినట్టు 50 వేలమంది నిర్వాసితుల సమస్య అసంఖ్యాకంగా పాడి పశువులు, కొప్పు తనిపోయినట్లు ఇక్కడకు అందుతున్న సమాచారం వల్ల తెలుస్తున్నది.

రెండుప్పుడు సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన ఘోరమైన ప్రకృతి వైపరీత్యం ఇదేనని బంగ్లాదేశ్ పునరావాస శాఖ మంత్రి శ్రీ అబ్దుల్ మనాన్ అన్నారు.

బంకూరాజిల్లాలో ఆకలి బాధకు పది మంది మృతి

కాంగ్రెస్ శాసనసభ్యుని వెల్లడి

కలకత్తా, జూన్ 26—బంకూరా జిల్లాలో గత వారం వారాలలో ఆరుగురు ఇద్దరుపిల్లలు, ఆకలి బాధల మూలంగా పదిమంది చనిపోయినట్టు కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ కాశీనాథమిశ్రా విన్న ఇక్కడ తెలియజేశారు.

బంకూరా, పురూలియా జిల్లాలకు చెందిన కాంగ్రెస్ లెజిస్లేటర్లతో ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎస్. రాయ్ జరిపిన సమావేశంలో శ్రీ మిశ్రా పై విషయాన్ని తెలియజేశారు. ఆ జిల్లాలో విద్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడం, ఆహారధాన్యాల కొరత వలన తంగా పరిస్థితి క్షీణిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

అక్కడి ప్రజలు గడ్డి విత్తనాలు, తిన కూడని ఇతర పదార్థాలు తిని జీవిస్తున్నారని శ్రీ మిశ్రా చెప్పారు.

నల్గురు ఆస్ట్రియన్ సైనికుల మృతి

గోలన్ హైట్స్‌లో మందుపాతర పేలుడు

న్యూయార్క్, జూన్ 26— గోలన్ హైట్స్‌లో మందుపాతర పేలి నలుగురు ఆస్ట్రియన్ సైనికులు మరణించినట్టు సమితి వర్గాలవారు ప్రకటించారు.

సమితి శాంతి పరిరక్షణ దళంలో వీరు పనిచేస్తున్నారు. మరొక ఆస్ట్రియన్ సైనికుడు గాయపడ్డాడు.

'రాంటీటిటానస్ ఇంజక్షన్ వల్ల ఎవరూ చనిపోలేదు'

అసెంబ్లీలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జూన్ 25— రాష్ట్రంలో యాంటీ టిటానస్ ఇంజక్షన్లు ఇవ్వడంవల్ల ఎవరూ చనిపోలేదని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజమల్లు నేడు అసెంబ్లీలో ఒక సావధాన తీర్మానానికి సమాధానంగా చెప్పారు.

శ్రీ నారాయణరెడ్డి ఈ సావధాన తీర్మానం ప్రతిపాదించారు.

కొద్దిలో ఓటమి తప్పించుకున్న బహుగుణ ప్రభుత్వం

లక్నో, జూన్ 25 — రెవిన్యూ శాఖ మంత్రి ప్రతిపాదించిన నేడు అసెంబ్లీలో కొలతల తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఉత్తరప్రదేశ్‌లో శ్రీ హెచ్.ఎన్. బహుగుణ మంత్రివర్గం కేవలం 22 ఓట్ల తేడాతో గెలవాల్సి వచ్చింది. ఈ తీర్మానాన్ని అసెంబ్లీ 147-125 ఓట్లతో తిరస్కరించింది.

కమ్యూనిస్టు పార్టీ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేసింది.

తరువాత నవి మరొకసారి ఓటుతో 11 65 కొత్త జిల్లాలకు రెవిన్యూగ్రామాలు అమోదించింది

పాట్నాలో ఆందోళన

పాట్నా, జూన్ 26 — బీహార్ అసెంబ్లీ నడుపు కొనియా నేడు సత్యాగ్రహం కొనసాగింది. మధ్యాహ్నానికి 47 మంది విద్యార్థులు, యువకులు అరెస్టు అయ్యారు. ఈ ఆందోళన జూన్ అయిదవ తేదీన ప్రారంభమైనది.

సాల్యూట్-3 ప్రయోగం

మాస్కో, జూన్ 25— సోవియట్ యూనియన్ నేడు మనుష్యులు లేని కొత్త పరిశోధనశాల "సాల్యూట్-3"ను ప్రయోగించింది.

సాల్యూట్-3 ప్రయోగాన్ని ప్రకటిస్తూ పరికరాలు అన్నీ చక్కగా పనిచేస్తున్నాయని టాస్ పేర్కొన్నది.

ప్రధానితో సంప్రతింపులకై సిక్కిం చోగ్యాల్ ఢిల్లీరాక

రాజ్యాంగం తన పరిశీలనలో కలదని వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 25— రాజ్యాంగం ముసాయిదాను సిక్కిం అసెంబ్లీ ఆమోదించకపోవడం తన అభిప్రాయాలు ప్రధానికి తెలియచేసే నిమిత్తం ఇక్కడకు వచ్చినట్టు చోగ్యాల్ నేటి రాత్రి ఇక్కడకు వచ్చిన వెంటనే విలేకరులతో అన్నారు.

ముసాయిదా రాజ్యాంగాన్ని తాను తిరస్కరించుతున్నట్లు వచ్చిన వార్తలనన్నింటినీ ఆయన ఖండించారు.

రాజ్యాంగం తన పరిశీలనలో కలదని ఆయన అన్నారు.

ఎదిరించలేకపోతే తాను ఇక్కడకు వచ్చి నట్టు. ఇప్పుడు తనకు ప్రతిపాదించబడిన రాజ్యాంగం ముసాయిదా విషయంలో తనకు భారత ప్రభుత్వానికి మధ్య ఎలాంటి అవగాహన లేదని చోగ్యాల్ స్పష్టంచేశారు.

ఇది రాజ్యాంగానికి వంటిదించిన వ్యవహారం కనుక వ్యవధి తీసుకొంటుందని చోగ్యాల్ స్పష్టంచేశారు.

భారతీయ పరిపాలన శ్రీ ఎమ్. ఆర్. రాజగోపాల్ తన కొరకు పైన రాజ్యాంగాన్ని రచించారని, అసెంబ్లీ పరిశీలనకు పంపడం జరిగిందని అసెంబ్లీ సిఫారసులు తనకు తిప్పినప్పుడు రూపంలో అందినవని, ఇంతవరకు అసెంబ్లీ బిల్లుపై చర్చ జరుపు లేదని వివరించారు.

ప్రశ్న: ముసాయిదాపై సంతకం చేయడానికి మీకు ఎమిటి అభ్యంతరం?

చోగ్యాల్: అభ్యంతరం ఏమి లేదు సంకోచం ఏమి లేదు.

సిక్కింలో ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పే ముసాయిదా రాజ్యాంగాన్ని తిరస్కరించారా?

చోగ్యాల్: తిరస్కరించలేదు.

కలకత్తాలో వివరణ

సిక్కిం రాజ్యాంగం ముసాయిదా విషయంలో తాను భారత ప్రభుత్వం విదేశాంగ శాఖతో సంప్రతింపులు జరపగలనని, ఈ సమస్యపై న్యాయాస్థానం ఏమి చెబుతుందో తెలుసుకొనగలనని చోగ్యాల్ నేడు కలకత్తాలో చెప్పారు.

విశాఖ జిల్లాలో 231 బస్తాల ఎరువుల పట్టివేత

హైదరాబాద్, జూన్ 26— విశాఖపట్నం జిల్లాలో గత ఆదివారం నాడు ఇద్దరు వ్యక్తుల నుంచి 231 బస్తాల ఎరువులను స్వాధీనం చేసుకొన్నారు పెక్కు నిబంధనలను ఉల్లంఘించినందుకు శ్రీ ఎస్. వి. రమణమూర్తి అనే ఆ వ్యాపారిని అరెస్టు చేశారు.

అనంతపురంజిల్లాలో కిరోసిన్ పట్టివేత

అనంతపురం జిల్లాలో ఒక దుకాణాదారునుంచి 1200 లీటర్ల కిరోసిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. వ్యాపారిని, అతని గుమస్తాను అరెస్టు చేశారు.

ఇండో-సోవియెట్ వాణిజ్య సంబంధాలు: మాస్కోలో చవాన్ చర్చలు

మాస్కో, జూన్ 25— ఇండో-సోవియట్ వాణిజ్య, ఆర్థిక సంబంధాలకు సంబంధించిన అంశాలను గురించి అర్థిక మంత్రి శ్రీ వై.బి. చవాన్, సోవియట్ విదేశ వాణిజ్యం ఉపమంత్రి మిఖాయిల్ కుర్బన్‌తో చర్చించారు.

రెండుదేశాలమధ్య వాణిజ్య విస్తరణను గురించి ఉభయ పక్షాలవారు ఈ చర్చలలో సంతృప్తిని వ్యక్తంచేసినట్టు టాస్ పేర్కొన్నది.

కడచిన సంవత్సరం ఇండో-సోవియట్ వాణిజ్యం 618 కోట్ల 90 లక్షల 50 వేల రూపాయల మేరకు జరిగింది. ఈ సంవత్సరం వాణిజ్య ఒప్పందం మరొక 35 శాతం వాణిజ్యం పెరుగుదలను ఉద్దేశిస్తున్నది. ఇండియాకు పెట్రోలు ఉత్పత్తుల ఎరువుల సరఫరాను సోవియెట్ రష్యా అధికం చేసింది.

1976-1980 మధ్య ఇండో-సోవియెట్ వాణిజ్యం దాదాపు ఇప్పటికి రెట్టింపు కాగలదని అర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పేదల సముద్ధరణకు కృషి

జరగకపోతే సోషలిజానికి అర్థంలేదని

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వివరణ

కండీషర్, జూన్ 26— అట్టడుగు నుంచి పునర్నిర్మాణం ప్రారంభంకావాలే ప్రజాస్వామ్యం లేదా పోషణం గురించి మాట్లాడడంలో అర్థం వుండదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అన్నారు.

